పత్రికా ప్రకటన

## ప్రజలు మెచ్చేలా అన్నీ హంగులతో కళ్యాణమండపం

వియంఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్

వియంఆర్డిఏ, అక్టోబర్ 14: వియంఆర్డిఏ ఆధ్వర్యం లో చినముషిడివాడ లే ఔట్ నందు నిర్మాణం లో నున్నకళ్యాణమండపాన్ని అన్ని హంగులతో ప్రజలు మెచ్చేలా పూర్తి చేస్తామని వియంఆర్డిఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి కళ్యాణమండపం పనులను తనిఖీ చేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ సుమారు 1.23 ఎకరాల స్థలంలో 5.13 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ భవనం రెండు అంతస్తులు వేసి, 3 లిఫ్ట్ లను, కార్లు, ద్వి చక్ర వాహనాలకు అనువుగా ఉండేలా పార్కింగ్ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతం రెసిడెన్షియల్ గా కూడా అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెండుగా ఉన్నందున భవిష్యత్తు లో వారి అవసరాలకు చాలా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో వియంఆర్డిఏ ముందుంతుందని, అందులో భాగంగానే భృహత్తర రహదారుల అభివృద్ధి పై దృష్టి సారించి పనులను వేగంగా జరిగేలా చూస్తున్నామని అన్నారు.

వియంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు పనుల పురోగతిపై అధికారులను, గుత్తేదార్లను ఆరా తీశారు. వేగంగా పూర్తి చేయడానికి అవాంతరాలేమైనా ఉంటే వెంటనే తన దృష్టి కి తేవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కళ్యానమండపాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవడానికి స్థానిక శాసన సభ్యుల, వియంఆర్డిఏ చైర్మన్ గార్ల సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమం లో పెందుర్తి శాసన సభ్యులు అదీప్ రాజు, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జారీ; పి.ఆర్.ఓ., వియంఆర్డిఏ